గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 02-05-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-05-02 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-05-03 | 2022-05-04 | 2022-05-05 | 2022-05-06 | 2022-05-07 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 8.0 | 4.0 | 12.0 | 11.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 40.4 | 40.5 | 40.6 | 39.7 | 39.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.7 | 26.8 | 26.9 | 25.1 | 24.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 64 | 64 | 65 | 67 | 69 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 36 | 37 | 35 | 40 | 44 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 5.0 | 5.0 | 5.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 160 | 160 | 160 | 210 | 200 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 6 | 5 | 7 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 39-41 డిగ్రీ సెం.గ్రా కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గ్రా నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నందున రైతులు కోళ్లు, మేకలు, గొర్రెలు మరియు పశువులకు దగ్గర దగ్గరగా త్రాగు నీరు అందించాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నందున అక్కడక్కడా వర్ష సూచన ఉన్నది. పక్వ దశలో వున్న పండ్లు మరియు కూరగాయలు కోసి కళ్ళాలలో వున్న ధాన్యాన్ని భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • వేసవి వేరుశనగగా ఏప్రిల్ మాసంలో వేరుశనగ విత్తుకొనే రైతులు పంటలో రసం పీల్చు పురుగులు మరియు మొదలు కుళ్ళు శిలీంద్రం తెగులు ఆశించకుండా విత్తన శుద్ధి తప్పకుండా చెయాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి టెబుకొనజోల్ 1 గ్రా. (లేదా) మాంకొజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./లీ. (లేక) టెబుకోనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| పశుగ్రాసం మేజ్ | • నీటి వసతి గల భూముల్లో జొన్న, మొక్కజొన్న మరియు సజ్జ రకాల పసుగ్రాసాన్ని పెంచుకోవచ్చు మరియు 45-50 రోజుల తర్వాత పచ్చిగడ్డి కోసుకోవచ్చు. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భిఊమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |